

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. చంద్రబాబు హయాంలో పండుగలకు బెల్లం ముక్క, పప్పులు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా విజయం సాధించిన రామారావు, చామంతి దంపతులను గొల్లపుట్టుగ గ్రామస్తులు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.


రామారావు దంపతుల్ని సన్మానిస్తున్న దృశ్యం

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కవిటి: బెజ్జిపుట్టుగ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తూ మృతి చెందిన సంగార వాసు కుటుంబానికి రాష్ట్ర ఎనర్జీ అసిస్టెంట్ల సంఘం అండగా నిలిచింది. సీహెచ్ కపాసుకుద్ది గ్రామంలో మంగళవారం నిర్వహించిన సంతాపసభలో సంఘం తరఫున రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన 1,07,800 రూపాయలను పీఏసీఎస్ డైరెక్టర్ కాయ భీమసేన్, ఎనర్జీ అసిస్టెంట్ల సంఘం సభ్యులు కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు.

ఘనంగా వాణి జన్మదినోత్సవం


కేక్ కట్ చేస్తున్న వాణి

టెక్కలి: ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సతీమణి, టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు వాణి జన్మదినోత్సవాన్ని అభిమానుల సమక్షంలో మంగళవారం జరుపుకున్నారు. ఎంపీపీ సరోజనమ్మ, వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు.

డోలగోవిందపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

కంచిలి: డోలగోవిందపురం సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజ్ మంగళవారం నిర్వహించారు.











